
https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 294 | కర్నూలు | బుధవారం, 06 మార్చి 2024

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 8 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad


## ఉజ్జయిని మహంకాళిని దర్శించుకున్న మోడీ

- **ప్రధాని రాక సందర్భంగా సికింద్రాబాద్‌లో భారీ భద్రత**



**హైదరాబాద్, మార్చి5(శ్రీచక్ర) :**

రెండోరోజు తెలంగాణలో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానమంత్రి రానున్న వేళ అధికారులు సికింద్రాబాద్ మొత్తం కట్టిదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలయం మొత్తం నిఘా నీడలోకి వెళ్లిపోయింది. పన్నెండు అంచెల భద్రతను ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి పూజలు చేసే సందర్భంలో ఇద్దరిని మాత్రమే ఆలయంలోకి అనుమతించారు. ఈ క్రమంలో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాని మోదీ అమ్మవారికి మోదీ ప్రత్యేక పూజలు చేశారు. రాజ్‌భవన్ నుంచి బయలుదేరి సికింద్రాబాద్ వెళ్లిన ప్రధాని మోదీ అక్కడ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధానితో పాటు ముఖ్యులకు మాత్రమే ఆలయంలోకి అనుమతించారు. ఆలయం చుట్టు పక్కల ప్రాంతాల్లో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు ప్రధాని మోదీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం తరువాత హారతి అందజేశారు. శాలువాతో ప్రధానిని సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని ఇచ్చి, వేద ఆశీర్వదం అందజేశారు. సికింద్రాబాద్ మహంకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న తర్వాత ప్రధాని మోదీ.. సంగారెడ్డి జిల్లాకు బయలుదేరారు. ముందుగా బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సంగారెడ్డి చేరుకున్నారు. అక్కడ రూ.9 వేల 21 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వర్చువల్‌గా చేసారు. రూ.1409 కోట్ల రూపాయలతో నిర్మించిన ఎన్‌హెచ్-161 నాందేడ్ అఖోలా నేషనల్ హైవేని జాతికి అంకితం చేసారు ప్రధాని మోదీ. ఈ పర్యటన కోసం నిన్న ప్రధాని రాజ్ భవన్ లోనే బస చేశారు. ఆయన కోసం రాజ్ భవన్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పటిష్టమైన భద్రత ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

# ఎన్నికల తరవాత.. విశాఖే రాజధాని





### ఇక్కడే సీఎంగా ప్రమాణం చేస్తా
### విశాఖ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా
### విశాఖ రాకుండా అడ్డంకుల సృష్టి
### విశాఖ విజన్ సదస్సులో సీఎం
### జగన్ సంచలన వ్యాఖ్యలు

**విశాఖపట్టణం,మార్చి5(శ్రీచక్ర):**

విజన్ విశాఖ సదస్సులో సీఎం జగన్ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత వైజాగ్ నుంచే పాలన చేపడతామన్నారు. మళ్లీ గెలిచిన తర్వాత వైజాగ్‌లోనే ప్రమాణ స్వీకారం చేస్తానని అదే తన కమిట్‌మెంట్ అంటూ కామెంట్ చేశారు. విశాఖలో విజన్ విశాఖ సదస్సు ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఓప్రైవేటు హోటల్‌లో రెండు రోజుల పాటు కార్యక్రమం జరగనుంది. మొదటి రోజు సదస్సును ప్రారంభించిన సీఎం జగన్ వైజాగ్ వనరులను పారిశ్రామికవేత్తలకు వివరించారు. దేశంలోని మిగతా నగరాలతో పోల్చుకుంటే వైజాగ్ చాలా త్వరగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు.. స్థిరత్వమైన ప్రభుత్వం ఉందని అభివృద్ధితో కూడిన సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నామని వివరించారు. అదే టైంలో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు వివరించారు. రాష్ట్రానికి విశాఖ చాలా ముఖ్యమైన బ్యాక్ బోన్‌గా ఉండబోతోందని అన్నారు. భవిష్యత్‌లో హైదరాబాద్ కంటే వైజాగ్ అభివడద్ధి చెందుతుందని జగన్ అభిప్రాయపడ్డారు. విభజనలో భాగంగా హైదరాబాద్ కోల్పోయామని దాని ప్రభావం నేటికీ ఉంటోందన్నారు. ఓవైపు అభివృద్ధిని కొనసాగిస్తూనే ముఖ్యమైన వ్యవసాయ రంగాన్ని కూడా ఉరకలు పెట్టిస్తున్నామన్నారు. ప్రస్తుతం వ్యవసాయం ఏపీలో 70 శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు. చాలా రంగాల్లో దేశంలోని ఇతరరాష్ట్రాలతో పోలిస్తే ఏపీ మెరుగైన స్థానంలో ఉందన్నారు సీఎం జగన్. ఉత్పత్తి రంగంలో దేశంలోనే ఏపీ టాప్‌లో ఉందని వివరించారు. ఇలాంటి వాటన్నింటికీ పోర్టులు, ఇతర రవాణా సౌకర్యుల తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రామాయపట్నం, కాకినాడ, మూలపేట, మచిలీపట్నం, పోర్టులు రాష్ట్రాభివృద్ధికి సాయపడుతున్నాయని వివరించారు. ఈ క్రమంలోఎన్నికల తరువాత తాను విశాఖలో ఉంటానని సీఎం చెప్పారు. మళ్ళీ రెండవసారి ముఖ్యమంత్రిగా తాను విశాఖలోనే ప్రమాణస్వీకారం చేస్తానని స్పష్టం చేశారు. తాను విశాఖ వచ్చేందుకు అనేకసార్లు ప్రయత్నించిన రానివ్వలేదని తెలిపారు. కోర్ట్ కేసులు, కొన్ని మీడియా సంస్థలు విష ప్రచారం చేశాయన్నారు. భూ కబ్జాలు, అరాచకాలు అని ప్రచారం చేశారని మండిపడ్డారు. సీఎం వైజాగ్‌లో ఉంటే విశాఖ బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. తాను ఒక్కడినే విశాఖను కార్యనిర్వహక రాజధానిగా చేయాలనుకున్నానని.. ప్రతిపక్షం మొత్తం వ్యతిరేకించిందని తెలిపారు.

## మేమంతా మోడీ కుటుంబమే

- **లాలా వ్యాఖ్యలపై స్మృతి ఇరానీ విమర్శలు**

**నాగ్‌పూర్,మార్చి5(శ్రీచక్ర):**



ప్రధాని మోదీకి కుటుంబం లేదని, పిల్లలు లేరని ఆర్జేడీ అధినేత లాలు ప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. బీజేపీ నేతలు, కేంద్రమంత్రులు వరసగా లాలు ప్రసాద్ యాదవ్‌కు కౌంటర్ ఇస్తున్నారు. మేమంతా ప్రధాని మోదీ కుటుంబ సభ్యుల అని చెబుతున్నారు. సోషల్ మీడియా ఎక్స్ బయోలో పేరు తర్వాత బ్రాకెట్‌లో 'మోదీ కా పరివార్' అని రాస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మరో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాశారు. ఆ జాబితాలో కేంద్రమంత్రి స్మృతి ఇరానీ చేరారు. నాగ్‌పూర్‌లో జరిగిన బీజేపీ నమో యువ మహా సమ్మేళనలో స్మృతి ఇరానీ పాల్గొన్నారు. 'మేమంతా ప్రధాని మోదీకుటుంబ సభ్యులం. ఆయనకు అండగా ఉంటాం. ఇచ్చిన హామీలను మోదీ నెరవేర్చారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆర్టికల్ 370 రద్దు, రామమందిర నిర్మాణం, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేశాం. మీ లాగా కుంభకోణాలు చేయలేదు. దాణా కుంభకోణం చేసిన దొంగ లాలు ప్రసాద్ యాదవ్ అని' స్మృతి ఇరానీ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై స్మృతి ఇరానీ మండిపడ్డారు. గత పదేళ్ల యూపీఏ పాలన - పదేళ్ల మోదీ హయాంలో జరిగిన అభివృద్ధిని చూడాలని రాహుల్ గాంధీని కోరారు. పదేళ్లలో నిరుపేదలు, మహిళలు, రైతుల జీవితాల్లో సమూల మార్పులు జరిగాయని వివరించారు. తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని స్మృతి ఇరానీ స్పష్టం చేశారు.

## తాగుబోతు భర్త వీరంగం

- **నడిరోడ్డులో భార్యను నరికేసిన దుండుగడు**

**నంద్యాల,మార్చి5(శ్రీచక్ర) :**

అనుమానం ఆమె ప్రాణాలను తీసింది. మూడు ముళ్ళు వేసిన చేతులతోనే వేటు వేశాడు. ఏడు అడుగులు నడిచి జీవితాంతం తోడుంటా అన్న భర్త ఆమె పాలిట కాలయముడు అయ్యాడు. పట్టపగలే అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై భార్యను నరికేసి చంపాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన అత్తను గాయపరిచాడు. నంద్యాల జిల్లా అవుకు పట్టణంలోని కోటవీధిలో రంగస్వామి కుమారి దంపతులు నివాసం ఉండేవారు. రంగస్వామి మొదటి భార్య నుంచి విడాకులు తీసుకొని రెండో పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రంగస్వామి తాగుడుకు బానిసై అనుమానంతో నిత్యం భార్యను వేధించేవాడు. భర్త పెడుతున్న ఇబ్బందులు తట్టుకోలేక భార్య కుమారి పుట్టింటికి వెళ్ళిపోయింది. పుట్టింటికి వెళ్ళిన కూడా భర్త వేధింపులు ఆగలేదు. దీంతో కుమారితోపాటు ఆమె చిన్నమ్మ సుబ్బలక్ష్మమ్మ అవుకు మండలం కేంద్రానికి చేరుకొని రంగస్వామిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న రంగస్వామి బస్టాండ్ సమీపంలో ఉన్న కుమారిపై పక్కనే ఉన్న టెంకాయలు కొట్టే కత్తితో విచక్షణరహితంగా నరికాడు. రక్తపు మడుగులో ఉన్న కుమారిని స్థానికులు, ఆమె తరుపు బంధువులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నంద్యాలకు తరలిస్తుండగా కుమారి మార్గమధ్యలోనే మృతి చెందింది. రంగస్వామిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## బిసి డిక్లరేషన్ అంటూ నాటకాలు

- **వడ్డెర ఆత్మీయ సమావేశంలో సజ్జల**

**అమరావతి,మార్చి5(శ్రీచక్ర):**

చంద్రబాబు ఒక మాఫియాను తయారు చేసుకుని బీసీ డిక్లరేషన్ అంటూ మాట్లాడుతున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు. గెలిచే అవకాశమే ఉంటే పొత్తులు ఎందుకని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు చేయని వాడికి ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే అర్హత ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వడ్డెర ఆత్మీయ సమావేశంలో సజ్జలతో పాటు ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, లేళ్ల అప్పిరెడ్డి, వడ్డెర కారొరేషన్ ఛైర్మన్ దేవళ్ళ రేవతి, పలువురు పార్టీ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, మన దగ్గర అవకాశం దక్కని వారు బయటకు వెళ్తున్నారని, గుమ్మనూరి జయరాం రాజీనామా చేస్తే ఆయన్ను టీడీపీ జాయిన్ చేసుకుంటోందన్నారు. జయరాం అక్రమాలు చేశారంటూ చంద్రబాబు తన అనుకూల ప్రచారం చేశారు. మరి ఇప్పుడు ఎలా చేర్చుకుంటున్నారని అంటూ ప్రశ్నించారు. చంద్రబాబుకు బలం ఉంటే పొత్తులు ఎందుకు?. వలంటీర్ల గురించి మేము గర్వంగా ఫీలవుతాం. చంద్రబాబు తన జన్మభూమి కమిటీలను మళ్లీ తెస్తామని చెప్పగలరా అని ప్రశ్నించారు. జగన్ పై రాజకీయ విమర్శలు చేయలేక గొడ్డలి పోటు అంటూ మాట్లాడుతున్నారు. పురందేశ్వరి, షర్మిల, సీపీఐ, సీపీఎం, దత్తపుత్రుడుతో పాటు ఇప్పుడు మేధావులు అంటూ మరికొందరితో వరుసగా విమర్శలు చేస్తున్నారు. కొత్తగా వచ్చిన పార్టీ తరహాలో చంద్రబాబు బీసీలపై హామీలను ఇస్తున్నారు. జగన్ చేసినవన్నీ తానే చేసినట్లుగా ప్రచారం చేస్తున్నారు. బరితెగించేలా చంద్రబాబు ప్రవర్తన ఉందని సజ్జల ధ్వజమెత్తారు



# కర్నూలును నిజమైన స్మార్ట్ సిటీ చేస్తా : టిడిపి అభ్యర్థి టీజీ భరత్

**బంగారుపేటలో టి.జి భరత్ భరోసా యాత్ర**

**కర్నూలు, మార్చి 5(శ్రీచక్ర):**

కర్నూలు నగరాన్ని నిజమైన స్మార్ట్ సిటీ చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని 13వ వార్డు పరిధిలోని బంగారుపేట, విఠల్ నగర్ లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి పార్టీ సూపర్ 6 పథకాల మేనిఫెస్టోతో పాటు ఆయన స్వయంగా రూపొందించిన 6 గ్యారంటీల కరపత్రాలను అందించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రజలు స్థానికంగా ఉన్న ఇళ్ల సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సమస్యలు, విద్యుత్ సమస్యలను ఆయనతో మొరపెట్టుకున్నారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో అన్ని సమస్యలే ఉన్నాయన్నారు. కర్నూలు నగరంలో ఏ వీధికి వెళ్లిన ప్రజలు ఏదో ఒక సమస్యను చెబుతూనే ఉన్నారని ఆయన చెప్పారు. నగరం మొత్తం పర్యటించి ఆరు గ్యారెంటీలతో మేనిఫెస్టోను తయారు చేసినట్లు భరత్ చెప్పారు. తాను గెలిచి తమ ప్రభుత్వం వచ్చాక ఈ 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. నగరాన్ని నిజమైన స్మార్ట్ సిటీ తాను చేస్తానన్నారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు శ్రీనివాస్ రెడ్డి, విఠల్ శెట్టి, సురేష్, సురేంద్ర, శివరాం, భాస్కర్, ఏలియా, శేఖర్, నవీన్, రవి, ఎల్లయ్య, షాషా, మధు, రేష్మ, నాగరాజు, బజారి, పురుషోత్తం, జనసేన కార్యకర్తలు శ్రీనివాస్ రెడ్డి, కిరణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## గెలిచినా, ఓడినా ప్రజల్లోనే ఉన్నాం : టిడిపి అభ్యర్థి టి.జి భరత్

- వైసీపీని వీడి టిడిపిలో చేరిన ముస్లిం యువత



**కర్నూలు, మార్చి 5(శ్రీచక్ర):**

తాము ఎన్నికల్లో గెలిచినా, ఓడినా ప్రజాసేవ మాత్రం మరువలేదని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని మౌర్య ఇన్‌లో తెలుగుయువత స్టేట్ జనరల్ సెక్రటరీ లక్కీటూ గోపి ఆధ్వర్యంలో 50వ వార్డుకు చెందిన ముస్లిం యువకులు, మహిళలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ తాము టి.జి భరత్ వెంట నడిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కర్నూలు అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. టి.జి భరత్ మాట్లాడుతూ 40 ఏళ్లుగా కర్నూలు ప్రజలకు సేవ చేస్తున్న చరిత్ర తమదన్నారు. నగరంలో ఏ వార్డుకు వెళ్లినా టి.జి మార్క్ ఉంటుందని తెలిపారు. ఇప్పుడు కేవలం కులం చూసి వైసీపీ నేతలు అభ్యర్థిని బరిలోకి దింపుతున్నారన్నారు. పదేళ్లపాటు కర్నూల్లో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని సొంతంగా 6 గ్యారెంటీల మేనిఫెస్టోను తయారుచేశానని భరత్ తెలిపారు. కర్నూల్లో ఉన్న ముస్లింలందరూ తనను ఈ సారి గెలిపించాలని కోరారు. తన గెలుపు కోసం ముస్లిం యువకులందరూ అల్లాను ప్రార్థించాలన్నారు. ప్రజలందరి దీవెనలతో గెలిచిన తర్వాత మునుపెన్నడూ లేనివిధంగా కర్నూలు రూపురేఖలు మారుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, రఫి, మజార్, మస్తాన్, శ్రీకాంత్, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర సరిహద్దు మాధవరం చెక్ పోస్టును (కర్ణాటక రాష్ట్ర బార్డర్) ఆకస్మిక తనిఖీ

- అక్రమ రవాణ కట్టడికి పకడ్బందీ చర్యలు చేపట్టాలి
- ప్రతి వాహనంను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి
- కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్



**కర్నూలు, మార్చి 5(శ్రీచక్ర):**

ఎన్నికలు సమీపిస్తున్నందున అంతర్ రాష్ట్ర సరిహద్దులో ఉన్న మంత్రాలయ మండలం, మాధవరం పోలీసు స్టేషన్ పరిధిలోని మాధవరం చెక్ పోస్టు (కర్ణాటక బార్డర్ )ను కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ సృజనతో కలిసి స్ట్రాంగ్ రూమ్ లను, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. పోలీంగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి సూచనలు చేశారు. డబ్బు, అక్రమ మద్యం రవాణా జరగకుండా కట్టడి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసులు అక్రమ రవాణా పై నిఘా ను పటిష్టం చేయాలని జిల్లా ఎస్పీ తగు సూచనలు చేశారు.పకడ్బందీగా వాహనాల తనిఖీలు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, మంత్రాలయం సిఐ ఎరిషావలి, కోసిగి సిఐ ప్రసాద్, ఎస్సైలు ఉన్నారు.

## హైదరాబాదుకు వెళ్లి పింఛన్ పంపిణీ

**పెద్దకడబూరు, మార్చి 5 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామానికి చెందిన పింజరి ఇస్మాయిల్ అనే వృద్ధుడు అనారోగ్యంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. అయితే మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ వాలెంటీర్ కే బ్రహ్మయ్య మంగళవారం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి వెళ్లి రూ. 3 వేలు పింఛన్ అందజేశారు. దీంతో పింజరి ఇస్మాయిల్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి, వాలెంటీర్ బ్రహ్మయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఏనాడూ లేనివిధంగా సామాజిక పింఛన్లను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలెంటీర్ల ద్వారా సుదూర ప్రాంతాలకు సైతం వెళ్లి పంపిణీ చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

## కర్నాటక మద్యం స్వాధీనం : ఇద్దరు అరెస్టు



**పెద్దకడబూరు, మార్చి 5 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామ సమీపంలోని శ్రీ బాట మారెమ్మ అవ్వ దేవాలయం వద్ద కోసిగి రహదారిలో మోటర్ సైకిల్ పై అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో మంగళవారం ఎస్ఐ మహేష్ కుమార్ పోలీసులతో దాడి నిర్వహించారు. దాడిలో ఆరు బాక్సుల కర్ణాటక మద్యం, మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. మల్కాపురంకు చెందిన ఇద్దరు వ్యక్తులు కర్ణాటకలోని గిలక సూగూరు క్యాంపు నుండి అక్రమంగా మోటర్ సైకిల్ పై మద్యం తరలిస్తుండగా అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. ఆరు బాక్సుల కర్ణాటక మద్యాన్ని, మోటర్ సైకిల్ ను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి





**పెద్దకడబూరు, మార్చి 5 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండలంలోని గవిగట్టు గ్రామంలో వేసవిలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్ కింద మంగళవారం తాగునీటి బోర్ వేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనయే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. జలజీవన్ మిషన్ కింద గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి బోర్ వేయించామని స్పష్టం చేశారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## యాదగిరప్పస్వామి పల్లకి ఉత్సవాలను జయప్రదం చేయండి





**పెద్దకడబూరు, మార్చి 5 (శ్రీచక్ర)**

పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో వెలసిన శ్రీ యాదగిరప్పస్వామి పల్లకి ఉత్సవాలు ఈ నెల 10న జరుగుతాయని కురువ సంఘం తాలూకా అధ్యక్షులు దిట్టకట్టి భీరప్ప మంగళవారం తెలిపారు. పల్లకి ఉత్సవాల సందర్భంగా భక్తులు స్వామివారి పల్లకి మోస్తూ కాలినడకతో మంత్రాలయం నది ఒడ్డునకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చెట్నహళ్ళికి చెందిన యాదగిరప్ప, కల్లుకుంటకు చెందిన పూజారి అల్లప్ప, మసీద్ పురంకు చెందిన వనికేరప్ప స్వామివారి పల్లకి మోస్తూ పాదయాత్ర చేస్తారని తెలిపారు. యాదగిరప్పస్వామి పల్లకి మహోత్సవానికి ఒక ప్రత్యేక ఒక ప్రత్యేకత ఉందని, ఈ ఉత్సవం 120 సంవత్సరాలు నుండి ఆనవాయితీగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. చెట్నహళ్ళి గ్రామంలో వెలసిన భీరప్పస్వామిని పల్లకిని, మసీదుపురంలోని వనికేరప్పస్వామి పల్లకి కూడా పాదయాత్ర ద్వారా మంత్రాలయం నది ఒడ్డుకు పాదయాత్ర ద్వారా తీసుకొని వస్తారని, ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి స్వాముల వారి పల్లకులను ఆయా గ్రామాలకు చేరుస్తారని తెలిపారు. కావున యాదగిరప్పస్వామి పల్లకి ఉత్సవాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎస్సారైటీలో మోటివేషన్ పోగ్రామ్

**ప్రొద్దుటూరు, మార్చి 5, (శ్రీచక్ర) :**



స్థానిక సాయి రాజేశ్వరి ఇన్సుట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీ రింగ్ కళాశాలలో మంగళ వారము బి టెక్ సెకండి యర్ విద్యార్థులకు కెసి పుల్లయ్య పౌండేషన్ వారి సఫలా కార్యక్రమములో భాగంగా హైదరాబాదుకు చెందిన ఆనంద్ పీరి ప్రగడచే మోటివేషన్ పొగ్రామ్ నిర్వహించారు. మోటివేటర్ ప్రగడ మాట్లాడుతూ ఈ రోజుల్లో కాలానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం, కృతజ్ఞత బావాలు కలిగి వుండి జీవితంలో సక్సెస్ కావాలంటే మనకున్న మేధస్సు సక్రమంగా వినియోగించుకోవడం, మనం ఇంజనీరింగ్ కోర్సు చేస్తున్నప్పటికి, లైఫ్ లో మనకు ఇన్నర్ ఇంజనీరింగ్ అవసరం అని వివరించారు. ఉదాహరణకు ఆటిట్యూటడ్, ప్రవర్తన, నైపుణ్యాలు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్కెవ్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి, అకడమిక్ డీన్ శ్రీనివాసులరెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమే





- **ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**

**ప్రొద్దుటూరు, మార్చి 5, (శ్రీచక్ర):**

వైసిపి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు సహాయం చేసిందని వైసిపి ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని ఎమ్మెల్యే రాజ్యములు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. 19వ రోజు 16వ వార్డులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం 7:15 గంటలకు ప్రచారం ప్రారంభమవ్వగా, 16 వార్డ్ కౌన్సిలర్ మోపూరి రేవతి, వార్డు ఇంచార్జ్ శ్రీనివాసులు రెడ్డి, వార్డ్ వైయస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గడప నుండి అపూర్వ ఆదరణ లభించిందని, తమ కోసం ఆసరా, చేయూత, రుణమాఫీ, అమ్మఒడి, నాడు నేడు, తదితర పథకాల ద్వారా లబ్ధి చేకూర్చారని, కావున పేదలకు అనుకూలమైన, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకుంటామని ప్రజలు తెలిపారని వివరించారు.

వైసీపీ హయాంలో మంచి జరిగి వుంటేనే తిరిగి తమను ఆదరించాలని కోరారు. 16వ వార్డులో దాదాపు 34 కోట్ల రూపాయల సంక్షేమం, 2 కోట్ల మేర అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, నాయకులు పాతకోట బలరామిరెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, వార్డు వైసీపీ నాయకులు రామకృష్ణ, రవి, రామకృష్ణారెడ్డి, దస్తగిరి రెడ్డి, రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మహిళా నాయకురాల్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు పట్టణంలో టిడిపి జెండాను గెలిపించండి

- **నంద్యాల వరదరాజుల రెడ్డి**

**ప్రొద్దుటూరు, మార్చి 5 (శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి ప్రభుత్వంను అధికారంలోకి తీసుకురావాలని 76వరోజు బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 76వరోజు మంగళవారం ప్రొద్దుటూరు మండల పరిధిలోని దొరసానిపల్లె పంచాయితీ నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేసి, రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నంద్యాల కొండారెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, యువనాయకులు బచ్చల వీరప్రతాప్, స్థానిక నాయకులు పాతకోట భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ సింగారయ్య చెంద్రాయుడు వరద సుధాకర్ గుర్రం సుబ్బయ్య సాధు ప్రసాద్ రబ్బా శ్రీరాములు నందం వెంకటసుబ్బయ్య బ్రహ్మయ్య సిపాల శివ రుద్రయ్య కాటిరెడ్డి పాణ్యం వెంకటసుబ్బయ్య అరవరాజా నరాల భాస్కర్ రెడ్డి




రాజుపాలెం మాజీ ఎంపిపి ధనిరెడ్డి రామచంద్రారెడ్డి మాజీ సర్పంచ్లు అర్కటవేముల కృష్ణారెడ్డి, సాబశివుడు మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు, కాకుమాని ఆనంద్, యర్రన్న,తలారిపుల్లయ్య, పాములేటి నరసింహులు తదితరులు శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి బోనం గురివిరెడ్డి మార్తల గురివిరెడ్డి గోపవరం లక్ష్మణ్ శెట్టిపల్లె భాస్కర్ బద్వేలి రవీంద్రారెడ్డి సాంబశివుడు జక్కా సింగారయ్య చీమల రాజశేఖరరెడ్డి సుబ్బారెడ్డి వద్ది ఓబులేసు చెల్లుబోయిన రామకృష్ణ నక్కలదిన్నె సుబ్బారెడ్డి బిబాబు వివేకానందకాలని శివ శెట్టిపల్లె భాసకర్రెడ్డి రాజుపాలెం దస్తగిరి వంగల నారాయణరెడ్డి ధనిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చౌటపల్లె రమణారెడ్డి చౌటపల్లె కన్నయ్య జిసిపుల్లయ్య నారాయణ సత్యనారాయణ ప్రతాపరెడ్డి భగతిసింగ్ కాలనీ శంకర్ గుండ్లూరు రమణ వద్దిరెడ్డి రామామునిరెడ్డి మార్తల శ్రీనివాసులరెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి దేవిరెడ్డి జయరామిరెడ్డి వెంకటయ్య కేశేపల్లి నాగరాజు గూడామల్లి నాగభూషణ ఆచారి ద్వారకనాథరెడ్డి ఈశ్వరరెడ్డి కేశేపల్లి నాగరాజు మద్దిలేటి రాజుపాలెం సంజీవరెడ్డి ఈశ్వరరెడ్డి నగర్ రామచంద్రారెడ్డి హనుమంతరెడ్డి పొట్టిపాడు ప్రతాప్ చౌటపల్లె కన్నయ్య నారే ప్రతాప్ తొండలదిన్నె దైవసహాయం రాజుపాలెం శ్రీనివాసులరెడ్డి వెంకటసుబ్బయ్య నంగనూరుపల్లె రామకృష్ణ వీరుడు వెంకటస్వామి రాచమళ్ళ శ్రీనివాసులు చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య సుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి ద్వారకచర్ల రాఘవరెడ్డి భోగాల గంగిరెడ్డి గండ్లూరు రమణ గూడామల్లి రిటైర్డ్ డిఇ శివారెడ్డి మార్తల గురివిరెడ్డి నంద్యాల ముకుందరెడ్డి చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య నక్కలదిన్నె సుబ్బారెడ్డి వద్దిఓబుళేసు దోడియం వెంకటసుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి వెంకటస్వామి బిబాబు చౌటపల్లె రమణారెడ్డి ఈశ్వరరెడ్డి నక్కలదిన్నె దానియేలు మైనార్టీ నాయకులు గఫార్ సొద్దలదిన్నె దస్తగిరి ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

# విభేదాలు విడనాడండి

- **విజయం కోసం పోరాడండి**
- **కనిగిరి గడ్డ వైసిపి అడ్డ అని నిరూపిద్దాం**
- **దద్దాలను గెలిపించి జగనన్నకు కానుకగా ఇద్దాము**
- **చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, యాదాల వెంకట సాయి కిరణ్, షేక్ చాంద్ బాషా**

**పామూరు, మార్చి 5 (శ్రీచక్ర) :**

కుటుంబంలో వచ్చే చిన్న చిన్న విభేదాల మాదిరిగానే పెద్ద కుటుంబం లాంటి వైసిపిలో చిన్నచిన్న విభేదాలు రావడం సర్వసాధారణమని కుటుంబాల్లో వచ్చే సమస్యలను పరిష్కరించుకున్నట్లే పార్టీలో ఉన్న చిన్న చిన్నవిభేదాలను పరిష్కరించుకుందామని పార్టీలో ఒకరు గొప్ప ఒకరు తక్కువ అనేది ఉండదని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు కల్లూరి రామిరెడ్డి, పామూరు పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా బుజ్జి భాయ్ లు అన్నారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ దద్దాల




నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దద్దాల నారాయణ యాదవ్ రాజకీయాలకు కొత్తవాడని, అతని ఆర్థిక బలాలు అంతంత మాత్రమేనని, టిడిపి నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయించిన వ్యక్తి దద్దాల అనేది ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని వారన్నారు. తెలుగుదేశం నాయకులు ఒక పథకం ప్రకారం అసత్య ప్రచారం చేస్తున్నారని, పామూరు మండలంలో లేదా ఇతర మండలాల్లో వైసీపీ నాయకులు టిడిపిలో చేరుతున్నారని అనే విధంగా గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని ఇది ఎవరు నమ్మాల్సిన అవసరం లేదని ఆయన వారన్నారు. ప్రతి వైసిపి కార్యకర్త, లబ్ధి పొందిన ప్రతి కుటుంబం జగనన్న వెంటే నడుస్తారని ఇందులో ఎటువంటి అపోహలకు తావు లేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కందుల శ్రీనివాసులు రెడ్డి, కోటపాటి రవికుమార్ రెడ్డి, ముడియాల అనంతరెడ్డి, వైభవ్ రవి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, పలువురు ఎంపీటీసీలు సర్పంచులు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక సమావేశం

**యర్రగొండపాలెం, మార్చి 5 (శ్రీచక్ర) :**

యర్రగొండపాలెం మండలంలోని మండల మహిళ సమాఖ్య వారి ఆధ్వర్యంలో ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక సమావేశం మండల సమాఖ్య అధ్యక్షురాలు కొర్రపోలు జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్ కుందురు లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వలన భూమి సారవంతం కావడం నీటి పొదుపు, నీరు కలుషితం కాకుండా ఉండడం, సంఘ సభ్యులు ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందన్నారు.



## విధ్వంస ధోరణికి పాల్పడితే చర్యలు తప్పవు: డీఎస్పీ





**చీరాల, మార్చి 5 (శ్రీచక్ర) :**

వేటపాలెం మండలం రామాపురంలో మత్స్యకార ప్రజలతో డీఎస్పీ బేతపూడి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల వేల నేరనియంత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రస్తుత పరిస్థితులపై డీఎస్పీ నేరుగా గ్రామస్తులుతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ రామాపురం గ్రామం అంటే ఒకప్పుడు మంచి పేరు ఉండేదని, అయితే ప్రస్తుతం గ్రామానికి మంచి పేరు పూర్తిగా పోయిందన్నారు. ఇరు వర్గాల్లో తప్పు ఎవరిది అయినప్పటికీ రామాపురం గ్రామం అనేది బోనులో దోషిగా నిలబడిందన్నారు. సమస్యలను కుల పెద్దలలో పరిష్కరించుకునే సమయంలో కొట్లాటకు వెళ్లి ప్రతి ఒక్కరు జైలు జీవితం గడపడం జరిగిందన్నారు. ఏది ఏమైనా ఇకనైనా గ్రామస్తులందరూ ఒక ఐక్యత భావంతో మెలగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీల పేరుతో ఇరు వర్గాలు మహిళలు కొట్లాటలకు, అల్లర్లకు గొడవలుకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని డీఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ, ఈపురుపాలెం ఎస్సై పి శివకుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీటర్ రీడర్స్‌కు ఎస్కో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలి



**కనిగిరి, మార్చి 5 (శ్రీచక్ర) :**

విద్యుత్ శాఖలో నాలుగున్నర ఏళ్లుగా పనిచేస్తున్న మీటర్ రీడర్స్ కు ఎస్కో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని కనిగిరి డివిజన్ మీటర్ రీడర్స్ అధ్యక్షులు పి. పిచ్చయ్య, కనిగిరి నియోజకవర్గ ఏఐటియుసి ఉపాధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కనిగిరి విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడి ఉమాకాంత్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. నాలుగున్నర ఏళ్లుగా పనిచేస్తున్న మీటర్ రీడర్స్ సిబ్బందికి ప్రభుత్వం నెలలో 12 రోజులు పని దినాలు ఉండే విధంగా ఓపెన్ చేసి వేతనాలు ఇవ్వాలని కోరారు. మార్చి నెల నుంచి ఈ విధానం అమలు చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కనిగిరి మీటర్స్ రీడర్స్ యూనియన్ నాయకులు ఎలీషా ,ప్రభాకర్ పాల్గొన్నారు.

## సీఎం పర్యటనను జయప్రదం చేయండి - ఇన్ ఛార్జ్ చంద్రశేఖర్



**యర్రగొండపాలెం, మార్చి 5 (శ్రీచక్ర) :**

ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజల కళ నెరవేరే సమయం ఆసన్నమైందని బుధవారం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ మంగళవారం పిలుపునిచ్చారు.

# ఫలించిన తాటిపర్తి చంద్రశేఖర్ కృషి

**యర్రగొండపాలెం, మార్చి 5 (శ్రీచక్ర) :**



ట్యాంకర్ బిల్లులను చెల్లించిన ప్రభుత్వం. కొంతకాలంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న తాగునీటీ ట్యాంకర్ బిల్లుల సమస్యను, నిర్వాహకుల ఇబ్బందులను నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించాక పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన నియోజకవర్గ సమన్వయకర్త ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కృషితో నేడు ప్రభుత్వం ఆ బిల్లులను చెల్లించడం జరిగింది.చెప్పినట్లుగా బిల్లులు చెల్లించిన ప్రభుత్వానికి, సమస్య పరిష్కారం అయ్యేలా కృషిచేసిన చంద్రశేఖర్ నిబద్ధత పై హార్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు.

# ఇంటి ఇంటికి టిడిపి ప్రచారం





**యర్రగొండపాలెం, మార్చి 5 (శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలోని పందివానిపల్లిలో మంగళవారం రాత్రి టిడిపి ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఏరిక్షన్ బాబు పాల్గొన్నారు. టీడీపీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. మహిళలు ఏరిక్షన్ బాబుకు, నాయకులకు ఘన స్వాగతం పలికారు, ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, ఒంగోలు ఆదిరెడ్డి, పాశం లక్ష్మిరెడ్డి చేదురి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం వైపు అడుగులు వేయాలి

- జిల్లా కలెక్టర్ విజయ సునీత
- టీచర్ అవతారమెత్తిన కలెక్టర్





**చింతూరు,మార్చి5 (శ్రీచక్ర):**

విద్యార్థి దశ నుండే విద్యా ర్థులు లక్ష్యం వైపు అడుగులు వేయాలని అల్లూరిసీతారామ రాజు జిల్లా కలెక్టర్ విజయ సునీత సూచించారు.కలెక్టర్ విజయ సునీత మంగళవారం చింతూరు మండలంలో పర్యటించారు.తులసిపాక లోని ఆశ్రమపాఠశాల,చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చట్టిలోని ప్రాథమిక పాఠశాల,చిడుమూరులోని ప్రాథమిక పాఠశాల లను ఆమె సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.కలెక్టర్ విజయ సునీత టీచర్ అవతారమెత్తి 8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ముఖ్యమైన సబ్జెక్టులలో కీలక అంశాలను ఏ విధంగా గుర్తుపెట్టుకోవాలో తెలపడం జరిగింది.సబ్జెక్టులను బట్టి పద్ధతిలో కాకుండా, ప్రాక్టికల్ పరంగా విద్యను అభ్యసిస్తే చిరకాలం ఆ విద్య గుర్తుండిపోతుందని అన్నారు.విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఓ లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ విజయ సునీత సూచించారు.తను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఇంత స్థాయికి ఎదగడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులను విద్యార్థులకు కల్పించడం జరిగింది అని,విద్యార్థులు ఆ సదుపాయాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.కొంతమంది విద్యార్థులను భవిష్యత్తులో ఏమి అవ్వాలని అనుకుంటున్నారు అని అడగగా మేము కలెక్టర్ అవ్వాలని అనుకుంటున్నాం అని విద్యార్థులు బదులు ఇవ్వడం పట్ల కలెక్టర్ విజయ సునీత హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులకు చదువుల్లో మెలుకువలను, నైపుణ్యాలను మరింత అభివృద్ధి పరచాలని కలెక్టర్ విజయ సునీత ఉపాధ్యాయులకు సూచించారు.ఈ పర్యటనలో ఐటీడీఏ పీవో కావూరి చైతన్య పాల్గొన్నారు.

# జయహో బీసీ కార్యక్రమానికి తరలిన జనసేన తెదేపా శ్రేణులు





**ఉదయగిరి/వరికుంటపాడు, మార్చి 5 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుంచి తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు మంగళగిరిలో తలపెట్టిన జయహో బీసీ డిక్లరేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. పలు మండలాల తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు కార్యకర్తలు తిమ్మారెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అధ్యక్షతన మంగళగిరిలో చేపడుతున్న జయహో బీసీ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి తరలి వెళ్తున్న నేపథ్యంలో ఉదయగిరి నియోజకవర్గం నుంచి ఉమ్మడి తెలుగుదేశం జనసేన అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో బీసీ మైనారిటీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో దాదాపుగా నియోజకవర్గం నుంచి 50 పై చిలుకు వాహనాలలో తరలి వెళ్లడం జరుగుతుందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీలకు చేపట్టబోయే అభివృద్ధిపై ప్రత్యేకంగా తెలుగుదేశం జనసేన బీసీ డిక్లరేషన్ తీసుకొని వచ్చి వారికి ప్రత్యేకంగా మేనిఫెస్టో తీసుకొని వచ్చి బీసీలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కృషి చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముకగా నిలిచారని అటువంటి బీసీలకు శాశ్వతంగా న్యాయం చేయాలని లక్ష్యంతో బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కింద సూపర్ సిక్స్ పథకాలలో ఒకటిగా పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో అనేకమంది బీసీ నాయకులపై కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేయడం ఇలా అనేక విధాలుగా అరాచకాలు చేస్తూ బీసీలను భయభ్రాంతులకు గురిచేసి తన చెప్పు చేతుల్లో పెట్టుకోవాలని ప్రయత్నించాడని అందువలన రాష్ట్రంలో బీసీలకు మళ్ళీ న్యాయం జరగాలంటే బీసీలంతా ఏకమై వైసీపీ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని అందుకోసం భవిష్యత్తులో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికి మళ్లీ తిరిగి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ను చేసుకోవాలని తద్వారా బీసీలకు శాశ్వత న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ సంధాని భాష,జి రాయుడు, కాకర్ల సాయి,దమ్ము పెద్దయ్య వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ముఖ్య నేతలను కలిసిన కాకర్ల








**ఉదయగిరి, మార్చి 5 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ జిల్లా ముఖ్య నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు , మాజీ మంత్రి వర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు రూరల్ తెలుగు దేశం అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మంత్రి వర్యులుఆనం రామనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే తో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని రాజకీయ పరిస్థితులపై అలాగే ముఖ్యంగా నియోజకవర్గంలో పలు రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు. అంతేకాకుండా ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాలపై వ్యవహరించాల్సిన వ్యూహాలపై ప్రత్యేకంగా చర్చించారు.

# సాపిడ్ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన చిరు వ్యాపారులకు ఆర్థిక సహాయం




**చింతూరు,మార్చి5(శ్రీచక్ర) :**

సాపిడ్ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన చిరు వ్యాపారులకు మంగళవారం ఆర్థిక సాయం అందించడం జరిగింది.సాపిడ్ సంస్థ కోఆర్డినేటర్ అహ్మద్ అలీ మాట్లాడుతూ చింతూరులో చిరు వ్యాపారాలు చేస్తూ జీవిస్తున్న గిరిజనులకు వడ్డీ లేని ఆర్థిక సాయం అందించడం జరిగిందని అన్నారు.చిరు వ్యాపారస్తులకు ఒక్కొక్కరికి 15000 రూపాయలు అందించినట్లు తెలిపారు.చిరు వ్యాపారాలు చేస్తున్న పదిమందికి ఈ ఆర్థిక సాయం అందించినట్లు అహ్మద్ అలీ తెలిపారు.ఆర్థిక సహాయం పొందిన చిరు వ్యాపారస్తులు ఆ డబ్బును చెల్లించిన పిదప మరింత ఆర్థిక సాయం సాపిడ్ సంస్థ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు.గతంలో సాపిడ్ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు పలు విధంగా సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు.భవిష్యత్తులో చింతూరు ఏజెన్సీలోని గిరిజనుల కోసం మరిన్ని మంచి కార్యక్రమాలను సాపిడ్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు.

# చింతూరులోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**మౌలిక సదుపాయాలు కల్పించాలి**



**చింతూరు,మార్చి5 (శ్రీచక్ర) :**

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చింతూరు మండలంలో ఏర్పాటు చేసిన పలు ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయ సునీత మంగళవారం పరిశీలించడం జరిగింది.మండలంలోని తులసిపాక ఆశ్రమ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చట్టి ప్రాథమిక పాఠశాల,చిడుమూరు ప్రాథమిక పాఠశాల లలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను కలెక్టర్ విజయ సునీత పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాటు పై బిఎల్ఓ,సెక్టార్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎన్నిక సమయంలో ఎన్నికల సిబ్బందికి,ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు తెలిపారు.ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో చింతూరు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య పాల్గొన్నారు.

వెస్ట్ గోదావరి

శ్రీచక్ర

బుధవారం ၊ మార్చి ၊ 06 ၊ 2024
Wednesday ၊ 06 ၊ March ၊ 2024
email: sreechakratelugu@gmail.com



# శివయ్య పెండ్లి కొడుకాయెనె





**ద్వారకాతిరుమల, మార్చి 05(శ్రీచక్ర) :**

క్షేత్రపాలకునిగా విరాజిల్లుతోన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివారి ఆలయంలో శివయ్య కల్యాణ మహోత్సవాలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా ఆలయ అర్చకులు, పండితులు శైవ ఆగమయుక్తంగా స్వామివారిని పెండ్లి కుమారునిగాను, అమ్మవార్లను పెండ్లి కుమార్తెలుగాను చేశారు. అంతక ముందు ఆలయ మండపంలో ఏర్పాటు చేసిన వేదికపై గంగా, పార్వతి సమేత శివదేవుని ఉత్సవ మూర్తులను ఉంచి ప్రత్యేక పుష్పాలంకారాలు చేశారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద మంత్రోచ్చరణలు, భక్తుల శివ నామస్మరణల నడుమ శివయ్యను పెండ్లి కుమారునిగాను. అమ్మవార్లను పెండ్లి కుమార్తెలుగాను ముస్తాబు చేశారు. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ ఈఓ వేంద్ర త్రినాధరావు పర్యవేక్షించారు.


## శరవేగంగా బలివే బ్రిడ్జి నిర్మాణ పనులు



**దెందులూరు, మార్చి 05(శ్రీచక్ర) :**

దశాబ్దాల కలను సాకారం చేస్తూ, 18 కోట్ల 33 లక్షల రూపాయల నిధులతో బలవే వంతెన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బలివేలో జరుగుతున్న బ్రిడ్జి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఈనెల 8వ తేదీన మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బలివే శివాలయం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి సూచించారు.

## సుందరగిరిపై ప్రారంభమైన మహా యజ్ఞం



**ద్వారకాతిరుమల, మార్చి 05(శ్రీచక్ర) :**

ద్వారకాతిరుమల మండలం ఐఎస్.జగన్నాధపురంలోని సుందరగిరిపై కొలువైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో శ్రీ రుద్ర సుదర్శన సహిత నృసింహ 30వ మహా యజ్ఞం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. యాగశాలలో పండితులు వేద మంత్రోచ్చరణలతో అంకురార్పణ చేసి యజ్ఞ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యజ్ఞ క్రతువులో భాగంగా ఈనెల 6, 7 తేదీల్లో స్వామివారి ఆలయం వద్ద విశేష కార్యక్రమాలు జరుగనున్నాయి. 8న రాత్రి మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహా యజ్ఞాన్ని వైభవంగా నిర్వహించనున్నట్టు హైదరాబాద్కు చెందిన యజ్ఞ నిర్వాహకులు కొచ్చర్లకోట సత్యవెంకట లక్ష్మీనరసింహ గురుజీ తెలిపారు. అలాగే మరుసటిరోజు 9న శాంతి కల్యాణాన్ని జరుపుతామన్నారు. యజ్ఞ ఏర్పాట్లను సీహెచ్ కుటుంబరావు పర్యవేక్షిస్తున్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కొఠారు



**దెందులూరు, మార్చి 05(శ్రీచక్ర) :**

రామారావుగూడెం, చల్లచింతలపూడి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ప్రారంభించారు. 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ డ్రైన్ లను మరియు 2 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో మలకచర్ల, కండ్రిగ నరసింహాపురం, ముప్పవరం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి కారుమూరి సునీల్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే కొఠారు ప్రారంభించారు. అనంతరం చల్ల చింతలపూడి 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనం మరియు 10 లక్షల రూపాయల వ్యయం తో నిర్మించిన సీసీ రోడ్డు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని నవరత్నాలలోని అన్ని పథకాలు పేదవాడి ఇంటి దగ్గరికి చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందని ఎమ్మెల్యే కొఠారు అన్నారు. ఎవరింట్లో అయితే సంక్షేమ పథకాలు అంది లబ్ధి పొందిన వారు ఓటు వేయాలని చెప్పిన దమ్మున్న నాయకుడు సీఎం జగన్ అని అబ్బాయి చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కామారెడ్డి నాని , జడ్పిటిసి నిట్టా లీలా నవకాంతం, వడ్డే కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట రైతులు పాలిట దైవం వైయస్సార్ : డిప్యూటీ సీఎం కొట్టు

- వీరంపాలెంలో వైయస్సార్ విగ్రహావిష్కరణ

**తాడేపల్లిగూడెం, మార్చి 05(శ్రీచక్ర) :**





దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మెట్ట రైతులు పాలిట దైవమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. 2004లో వ్యవసాయ విద్యుత్తు బకాయిలు మాఫీ, ఉచిత విద్యుత్తు పథకాలను ప్రవేశపెట్టిన వైయస్సార్ మెట్ట రైతుల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం గ్రామంలో మంగళవారం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని మంత్రి కొట్టు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వ్యవసాయ కరెంట్ బిల్లులు బకాయిలు మాఫీ, ఉచిత విద్యుత్ పథకాలతో రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైయస్సార్ అన్నారు. ఆయన స్వతహాగా డాక్టర్ అయినప్పటికీ వ్యవసాయ రంగం అంటే ఎంతో మక్కువ చూపించే వారన్నారు. వ్యవసాయ రంగం బాగుంటేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని బలంగా నమ్మిన నాయకుడు వైయస్సార్ అన్నారు. క్రీస్తుపూర్వం క్రీస్తు శకం మాదిరిగా వైఎస్సార్కు పూర్వం వైయస్సార్ శకం అన్నట్లుగా వ్యవసాయ రంగంలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతున్నారు. మెట్టప్రాంత రైతులు జీవితాలను బాగు చేసేందుకు భగవంతుడు రూపంలో వచ్చిన మహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మంత్రి కొట్టు అన్నారు. వైయస్సార్ కు ముందు మెట్ట ప్రాంతంలో భూములు ఎకరం లక్ష రూపాయలు అంటే అమ్మే వాళ్లే గాని కొనేవారు ఉండేవారు కాదని ఆయన గుర్తు చేశారు. రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్తు ఇచ్చిన తర్వాత భూముల రేట్లు ఎకరం 40-50 లక్షల రూపాయలకు పెరిగిన విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. చంద్రబాబు హయాంలో రైతులు కరెంటు కష్టాలతో ఇబ్బంది పడేవారన్నారు. కేంద్రంలో పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో కొనసాగడానికి వైయస్ రాజశేఖర్ రెడ్డి కారణమన్నారు. అటువంటి కుటుంబానికి, మన రాష్ట్రానికి వైయస్సార్ మరణానంతరం కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహం జీవితంలో మరువలేనిదని ఆయన అన్నారు. ఆనాడు వైయస్సార్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తానంటే కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవాలని అవహేళన చేసిన నీచుడు చంద్రబాబు అని విమర్శించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తు గత 20 సంవత్సరాలుగా అప్రతిహతంగా కొనసాగుతూనే ఉందని, ఎవరైనా దాని జోలికి వెళ్తే కరెంట్ షాక్ కొట్టి మాడి మసి అయిపోయే పరిస్థితి ఉందన్నారు. డ్వాక్రా రుణమాఫీ చేస్తానని ఎగ్గొట్టి 90 లక్షల మంది ఆడపడుచుల ఉసురు పోసుకున్న చంద్రబాబు ఇక తన జీవితంలో ముఖ్యమంత్రి కాలేడని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

**గ్రామ సచివాలయం ప్రారంభం ఎర్ర కాలవపై బ్రిడ్జికి శంకుస్థాపన**

వీరంపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనాన్ని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ప్రారంభించారు. అలాగే వీరంపాలెం నుంచి త్యాజం పూడి ఎర్ర కాలువపై 8 కోట్ల 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే హై లెవెల్ బ్రిడ్జికి వీరంపాలెం వైపు మంత్రి కొట్టు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ పోనుకుమాటి శేషులత, యూత్ లీడర్ కొట్టు విశాల్, మండల పార్టీ ప్రెసిడెంట్, నవాబుపాలెం సొసైటీ చైర్మన్ జడ్డు హరిబాబు, కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్ర కుమార్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ముప్పిడి వెంకట్రామిరెడ్డి (పెద్దబ్బు), వీరంపాలెం గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి మాధవి చంద్రారెడ్డి, మండల మహిళా ప్రెసిడెంట్ నూనె రాధ, పంచాయతీరాజ్ ప్రాజెక్టుల విభాగం డి ఈ సిహెచ్ మణికుమార్, జేఈ ఎం ఆలిస్టిన్, ద్వారకా తిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గంటి చిన్న సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభకు జీలుగుమిల్లి నాయకులు



**జీలుగుమిల్లి, మార్చి 05(శ్రీచక్ర) :**

ఏలూరు జిల్లా పోలవరం నియోజవర్గం టిడిపి జనసేన పొత్తులో భాగంగా చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ ,లోకేష్ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు జీలుగుమిల్లి మండలం ప్రెసిడెంట్ సుంకవెల్లి సాయి, పి . అంకంపాలెం నాలి శ్రీను ఆధ్వర్యంలో మంగళగిరిలో జరిగే జయహో బిసి అనే కార్యక్రమానికి పార్టీ ముఖ్య నాయకులు బీసీలకు ప్రత్యేకమైన రక్షణ చట్టాన్ని అమలు చేయటానికి ఈరోజు భారీ బహిరంగ సభ మంగళగిరి నందు నిర్వహించడం జరిగింది కావున జీలుగుమిల్లి మండలం నుంచి కార్యకర్తలు అభిమానులు బీసీ నాయకులు వెళ్లారు.

## బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ సేవల అభినందనీయం

- మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు. మార్చి 05(శ్రీచక్ర) :**

బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పేద ప్రజలకు అనుక్షణం అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తీరుస్తున్న చారిటబుల్ ట్రస్ట్ అధినేత బాదంపూడి రమేష్ బాబును ఈ సందర్భంగా ఆయన అభినందించారు. బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తులు, వితంతువులకు నగదు, పేదవారికి అవసరమైన నిత్యావసరాలను అందజేస్తున్న చైర్మన్ బాదంపూడి రమేష్ ను చింతమనేని ప్రభాకర్ అభినందనలు తెలియజేశారు.

## వైసీపీకి గుమ్మానురు జయరామ్ రాజీనామా

**అనంతపురం,మార్చి5(శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ మంత్రి, వైసీపీ సీనియర్ నేత గుమ్మనూరు జయరామ్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. 12 ఏళ్లుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ జెండా మోసాను. పార్టీలో కష్టపడి రెండుసార్లు ఎమ్మెల్యే ,మంత్రిని అయ్యాను. నా వ్యక్తిగత నిర్ణయం మేరకు రాజీనామా చేస్తున్నా. మంత్రి పదవికి కూడా రాజీనామా చేస్తున్నా. చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరబోతున్నట్లు ప్రకటించారు. బిసి సభలో టీడీపీ జాయిన్ అవుతున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు పార్టీని వీడుతున్నట్లు తెలిపారు.. నేను ఎప్పుడు తప్పు చేయలేదు. నాకు సహకారం లేదు అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నాను. 151 గడప ఉన్న చిన్న ప్లలెటూరు నుంచి ఎమ్మెల్యే అయ్యాను. ప్రజల కష్టసుఖాలను చూసి ఈ స్థాయికి వచ్చా.

## ప్రత్యేక హెూదా కోసం మరో ఉద్యమం



**పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, మార్చి 05(శ్రీచక్ర) :**

11వ వార్డు ప్రజలు , జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ని కలిసి రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హెూదా కోసం జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందించారు, రాష్ట్ర విభజనలో ఆంధ్ర రాష్ట్రానికి చాలా అన్యాయం జరిగిందని ఐదు సంవత్సరాలుగా ప్రత్యేక హెూదా వస్తుందని ఆశగా ఎదురు చూసామని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేకహెూదా ఇప్పటివరకు నెరవేర్చకపోవడం బాధాకరమైన విషయం అని జిల్లా ఎస్పీకు తెలిపారు. ప్రత్యేక హెూదా వస్తే రాష్ట్రంలో పలు పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగాలు వస్తాయని, రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేనిఫెస్టోలో ప్రత్యేక హెూదా అంశాన్ని పెట్టాలని, లేదంటే ప్రత్యేక హెూదా కోసం ఉద్యమాలు చేయాల్సి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కుసంపూడి విజయ్, కట్టా నాగరాజు, గంగాధర్, రామకృష్ణ, భారత్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరిని కలిసిన కోట బీజేపీ నాయకులు



**కోట, మార్చి 5 (శ్రీచక్ర) :**

విజయవాడలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పురందేశ్వరి ని బిజెపి నాయకులు పనబాక కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దువ్వూరు గిరిధర్ రెడ్డి, కోర్ కమిటీ సభ్యులు పాదర్తి కోటారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి నాయకులు పనబాక కోటేశ్వరరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గూడూరు డివిజన్ స్థాయిలో బిజెపి బలోపేతనానికి కృషి చేయడంతో పాటు పలు విషయాల గురించి చర్చించామని తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వము నుండి ప్రజలకు అందించే పలు సంక్షేమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ముందుకు వెళ్లాలని తమకు తెలిపినట్లు బిజెపి నాయకులు పనబాక.కోటేశ్వరరావు తెలిపారు.

## ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పించాలి : తహసీల్దారు



**బాలాయపల్లి, మార్చి 5 (శ్రీచక్ర) :**

బూతు లెవెల్ అధికారులు వారి పరిధిలో ఉన్న వాటర్ లకు ఈవీఎంలపై అవగాహన కల్పిం చాలని తాసిల్దార్ కే పుల్లారావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులకు సూపర్వైజర్లకు ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటర్లతో కలిసి ఈవీఎం లో ఏ విధంగా ఓటర్లు నమోదు చేయాలో తెలియజేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ప్రతి బూతు కేంద్రం పరిధిలో ఉన్న వాటర్ లకు అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ వసుంధర్, శివ ప్రసాదు రేణుక సాయి సత్తార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యలక్ష్మి ఆత్మీయ పలకరింపు

**బాలాయపల్లి, మార్చి 5 (శ్రీచక్ర) :**



మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి మండలం లోని ఊట్లపల్లి అమీర్ సాహెబ్, శంకవరం గ్రామం లోని సంజీవరెడ్డి కుటుంబం, బైరవరం గ్రామంలోనే బాపన మస్తాన్ (పెద్దయ్య)తల్లి,దండ్రులు ఇటీవల మృతి చెందారని ఆయన కుటుంబం,ఇక గురుస్వా మి నాయుడు మృతి చెందారని తెలిసుకుని ఆయన కుమారుడు ఏనుగుల కృష్ణ కుటుంబం ని ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీకోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీ సమస్యలు పరిష్కారం మార్గం చెసెం దుకు కృషి చేస్తామన్నారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు వెందోటి.కార్తీక్ రెడ్డి, చౌకల కృష్ణయ్య, గురవయ్య తదితరులు ఉన్నారు.

# మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కాలసర్ప దోష నివారణ పూజలు

- **పోటెత్తిన భక్తజనం.. మార్మోగిన శరవణ భావాయ నమః**
- **పూజలో డిప్యూటీ సీఎం కొట్టు దంపతులు**

**తాడేపల్లిగూడెం, మార్చి 05(శ్రీచక్ర) :**

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో కృష్ణా జిల్లా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కాలసర్ప దోష నివారణ సామూహిక పూజలకు భక్తులు పోటెత్తారు. తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సారథ్యంలో తాడేపల్లిగూడెంలో గత రెండు నెలలుగా ధర్మ ప్రచార మహెూత్సవములు జరుగుతున్నాయి. దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ధార్మిక పరిషత్తు వీటిని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం కృష్ణా జిల్లా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కాలసర్ప దోష నివారణ పూజలు జరిగాయి. డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, సౌదని కుమారి దంపతులు ఈ పూజలో పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిమంది అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ పూజలో పాల్గొన్నారు. స్థానిక బలుసులమ్మ గుడి వద్ద ధర్మ ప్రచార మహెూత్సవాల కోసం వేసిన భారీ పందిళ్ళలో కాలసర్ప దోష నివారణ పూజలు నిర్వహించారు. మోపిదేవి దేవస్థానంలో ఏ రీతినైతే కాలసర్ప దోష నివారణ పూజలు నిర్వహిస్తారో అదే రీతిన ఇక్కడ కూడా శా్ర స్తోక్తంగా నిర్వహించారు. మోపిదేవి నుంచి వచ్చిన వేద పండితులు, ప్రధాన అర్చకులు, అర్చక స్వాములు వేద పఠనం, మంత్రోచ్ఛరణలతో కాలసర్ప దోష నివారణ పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి లింగాకృతిలో ఉండే భారతదేశంలోని ఏకైక ఆలయం మోపిదేవి ఆలయం అని ఈ సందర్భంగా మంత్రి కొట్టు



సత్యనారాయణ తెలియజేశారు. అక్కడ స్వామి వారు స్వయంగా పుట్టలో నుంచి బయటకు వచ్చి ఇప్పటికి దర్శనం ఇస్తుంటారని పేర్కొన్నారు. అంతటి మహత్యం కలిగిన మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని తాడేపల్లిగూడెం తీసుకువచ్చి ధర్మ ప్రచార మహెూత్సవాలలో కాలసర్ప దోష నివారణ పూజలు నిర్వహించడం, అందులో మనందరం పాల్గొనే అవకాశం రావడం మనందరి అదృష్టంగా భావించాలన్నారు. రాష్ట్రంలో దేవాలయాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 152 కోట్లతో కాణిపాకం దేవస్థానం, 225 కోట్లతో విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం, 215 కోట్లతో శ్రీశైలం దేవస్థానం ఇలా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన ఆలయాలను కొన్ని వందల కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కొట్టు వివరించారు. దేవాదాయ మంత్రిగా భగవంతుడు తనకు అవకాశం కల్పించడంతో ఆ అదృష్టాన్ని మన నియోజకవర్గ ప్రజలకు కూడా కలిగించాలని ఉద్దేశంతో ధర్మ ప్రచారంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాలను ఇక్కడకు తీసుకువచ్చి విశేషమైన పూజలు, కళ్యాణాలు, హెూమాలు వంటివి నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భక్తులు పాల్గొనేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఇదే దేవాలయాలకు మనం వెళ్లి అక్కడ పూజలు చేసుకోవాలంటే ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉంటుందన్నారు. అలాంటిది ఒక్క పైసా ఖర్చు లేకుండానే ధార్మిక పరిషత్తు ధర్మ ప్రచార మహెూత్సవాలను నిర్వహిస్తుందని చెప్పారు. మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కాలసర్ప దోష నివారణ పూజలు, కళ్యాణ మహెూత్సవం ఏర్పాటు



చేసినటువంటి ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్లం సూర్యచంద్రరావును మంత్రి కొట్టు ఈ సందర్భంగా అభినందిస్తూ ప్రశంసించారు. పూజలో పాల్గొన్న వేలాదిమంది భక్తులకు అవసరమైన పూజా సామాగ్రిని, వెండి సర్పాలను, తీర్థ ప్రసాదాలను మోపిదేవి దేవస్థానం నుంచి తీసుకువచ్చి ఉచితంగా అందజేశారు. ఆలయ ఈవో నల్లం సూర్యచంద్రరావు పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది గత రెండు రోజులుగా ఇక్కడ మకాం వేసి పూజలు, కళ్యాణోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. వేదిక పైన మూడు మండపాలను ఏర్పాటుచేసి, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దారు. భక్తు లు ఎంతో భక్తి శ్రద్ధలతో పారవశ్యంతో పూజల్లో పాల్గొన్నారు. ప్రఖ్యాత వేద పండితులు వేదాంతం రాజ గోపాల చక్రవర్తి పర్యవేక్షణలో ఈ పూజలు, కళ్యాణోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్న జనార్ధన్ రావు, ఏఎంసి వైస్ చైర్మన్ చోడగిరి చిన బాబు, తాతా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. బలు సులమ్మ గుడి దేవస్థానం చైర్మన్ కొట్టు అంజిబాబు, నిర్వా హకులు వట్టిప్రోలు రాము, పెదప్రోలు వెంకట భాస్కరా చార్యులు, అప్పన రమేష్, నున్న శ్రీ రంగనాయకులు, గార్లపాటి వీరకుమార్, స్వామి తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# పనితీరు సరిగా లేకపోతే తీసేయండి

- **నిర్లక్ష్యంగా ఉన్న ఇద్దరకీ షోకాజు నోటీసులు జారీ చేస్తాం**
- **పంచాయతీల్లో పనులు కల్పించకుండా ఉండే వారికి జీతాలు ఎందుకు పెడుతున్నారు....!**
- **తిరుపతి జిల్లా ఎన్ఆర్ఈజీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ వెల్లడి**

**కోట, మార్చి 5 (శ్రీచక్ర) :**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ లు యొక్క విధివిధానాల్లో నిర్లక్ష్యం వహిస్తే విధుల్లో నుండి తొల గిస్తామని తిరుపతి జిల్లా ఎన్ఆర్ఈజీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎన్ ఆర్ ఈ జి ఎస్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించడం జరిగింది.ఈ నేపథ్యంలో కోట మండలంలోని 21 పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ల పై తిరుపతి జిల్లా ఎన్ఆర్ఈజీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ ధ్వజమెత్తారు.పలు పంచాయతీలోని ఫీల్డ్ అసిస్టెంట్ లు పనులు లేకుండానే తూతూ మంత్రంగా మస్టర్లను సిద్ధం చేసుకుంటున్నారని,అలాగే పంచాయతీలో పనులు లేకుండా మౌనంగా ఉండే ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు ఎందుకు పెడుతున్నారని ఏపీవో పూర్ణిమను నిలదీశారు.ఎన్ఆర్ఈజీఎస్ లో ఉండే చెత్త చెదారాన్ని తక్షణమే తీసియాలంటూ ఫీల్డ్ అసిస్టెంట్ లను ఉద్దేశించి మాట్లాడారు.అదేవిధంగా పలు పంచాయితీల్లోని మస్టర్లు,కర్లపూడి, పుచ్చులపల్లి,తదితర పంచాయతీల్లోని రిజిస్టర్ లలో పలు విషయాలు చాలా వ్యత్యాసంగా ఉన్నాయని ఎరిఫికేషన్ క్లస్టర్ పీడీ కి తెలియజేశారు.కోట, కొత్తపట్నం పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ లకు నోటీసులు ఇవ్వాలని,అదేవిధంగా ఇలాగే వారి యొక్క పనితీరులో ఇలాగే ఉంటే ఎంపిడిఓ కు సరెండర్ చేయండని ఎన్ ఆర్ ఈ జి ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఏపీఓ కు తెలియజేశారు.మండల పరిధిలో ఏడు మంది విధుల్లో సక్రమంగా ఉన్నారని,మరో నలుగురు పర్వాలేదని,మండలంలోని మిగతా వారి విధి విధానాలపై టార్గెట్ చేశామని గుర్తు చేస్తూ రానున్న రోజుల్లో తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన ఈ సందర్భంగా విలేఖరులకు తెలియజేశారు.అన్ని పంచాయతీల్లో ఎన్ఆర్ఈజీఎస్ పనులును చేపట్టాలన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్ ల పనితీరు ఇప్పటివరకు ఒక తీరు ఇక జరగబోవు పని దినాల్లో నిఘా పెట్టి పనితీరు మారకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీల్లోనే సర్పంచులకు,ఏపీఓ లకు మంచిగా ఉంటే సరిపోదు విధుల్లో సక్రమంగా ఉండి ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు పీడీ తెలిపారు. కర్లపూడి,పుచ్చులపల్లి పంచాయతీల్లో ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్ లపై అసనం వ్యక్తం చేశారు.రికవరీ విషయాలను పరిశీలిస్తే ఎన్ఆర్ఈజీఎస్ క్రింద 1 లక్షా 14 వేల 5 రూపాయలు,పంచాయతీ రాజ్ పనుల క్రింద 84,600 రూపాయలు, తదితర వాటిలో 1,98,000 రూపాయలును రికవరీ చేశామని చెప్పారు.అనంతరం స్థానిక కాంట్రాక్టర్ దువ్వూరు




రఘురామిరెడ్డి సచివాలయ కేంద్రాలను నిర్మించిన కొన్ని బిల్లులు అందలేదని పీడీ దృష్టికి తీసుకురావడం జరిగింది.తక్షణమే ఆయన స్పందించి సంబంధిత ఏపీవోలతో మాట్లాడే సమస్యకు పరిష్కారం చూపాలని మాట్లాడారు. అంతేకాకుండా వెంకన్నపాలెంలో కూడా సచివాలయాలు నిర్మించినప్పటికీ కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు కాకపోవడంతో వారి సమస్యను పీడీ వద్ద వెళ్లబుచ్చుకున్నారు.పని పూర్తిచేసిన తర్వాత సంబందించిన బోర్డులు పెట్టడం లేదని ఓ విలేఖరి పీడీ ని అడగగా ఇకమీదట అలా జరగకుండా బోర్డులు పెట్టేలా చూస్తామన్నారు.ప్రతి పంచాయతి లో 1,50 వేల రూపాయలు తగ్గకుండా పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సివి శ్రీనివాస ప్రసాద్,అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ వరప్రసాద్,విజిలెన్స్ అధికారిణి భాగ్యలక్ష్మి,అంబుడ్స్మెన్ రాసరా.రాయుడు,తిరుపతి కోర్స్ డైరెక్టర్ దొమ్మురాజు.చంద్రశేఖర్ రాజు,ఎంపిడిఓ శంకరయ్య,కోట,వాకాడు ఏపీఓలు పూర్ణిమ,విజయలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అధికారులు దాడులు పెట్రోలు బంకు సీజ్

**బాలాయపల్లి, మార్చి 5 (శ్రీచక్ర) :**

మండల కేంద్రంలో ఉన్న భారత్ పెట్రోల్ బంకు లో డీసల్ ,పెట్రోలు తక్కువ పడుతున్నారని సమాచా రం మేరకు విజిలెన్స్ అధికారులు గత పది రోజుల క్రితం దాడులు చేసి డీజిల్ పెట్రోల్ తక్కువ పట్టడం వస్తామని నిర్ధారణ చేసి పెట్రోల్ బంకును మూసేశా రు.దీంతో మండల కేంద్రం చుట్టూ ఉన్న పల్లెలు ప్రజ పెట్రోలు డీజిల్ కోసం పట్టణాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది. మనిషి జీవనార్ధమై పెట్రోల్, డీసలు నిత్యవస రమైంది అదే అణువుగా చూసుకొని బాలా యపల్లి మండల కేంద్రంలో ఉన్న పెట్రోల్ బంక్ యాజమాన్యం ప్రజలను మోసం చేస్తూ లీటర్ పెట్రోల్ కు 100 మిల్లీ లీటర్లు తక్కువ పట్టడం గమనించిన ప్రజలు విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో విజిలెన్స్ అధికారులే



స్వయంగా వచ్చి లీటర్ బాటర్ లో ఒక లీటర్ పెట్రోల్ పట్టించుకున్నారు అందులో 100 మిల్లీ లీటర్లు, తక్కువ రావడం గమనించి. ఐదు లీటర్ల క్యాన్ లో కాన డీసల్ పట్టారు.అందులో అరలీటరు తక్కువ రావడంతో



వెంటనే పెట్రోల్ బంకును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. చుట్టుపక్కల ప్రజలు అవస్థలు పడటం తప్పడం లేదు.

# గాంధీనగర్ అభివృద్ధికి కృషి చేస్తా

- టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే సునీల్
- కోటి, పటాస్, నవీన్ ఆధ్వర్యంలో 200 వైకాపా కుటుంబాలు టీడీపీలో చేరిక

**గూడూరు, మార్చి 5 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణ పరిధిలోని గాంధీనగర్ నుండి 200 కుటుంబాల వారు టీడీపీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. గాంధీనగర్ నందు పోలేపల్లి కోటేశ్వరరావు, మాతంగి పటాష్, నవీన్ ఆధ్వర్యంలో 200 కుటుంబాల వైసీపీ వారిని,నియోజకవర్గం పరిశీలకులు షేక్ కరిముల్లా తో కలసి పార్టీ కండువా కప్పి సునీల్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ - భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో సునీల్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాం లోనే గాంధీనగర్ లో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. వైకాపా పాలనలో ఎటువంటి అభివృద్ధి కి గాంధీనగర్ నోచుకోలేదన్నారు. స్థలాల ఆక్రమణలను తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయం లో కట్టడి చేసి అక్రమార్కులకు అడ్డుకట్ట వేశానాన్నారు.దళితులకు వైకాపా పాలనలో రక్షణ కరువైందన్నారు. రోడ్డు విస్తరణ పనులలో గాంధీనగర్ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా తాను సహకరించానన్నారు.తనను రానున్న ఎన్నికలలో ఆదరిస్తే స్థానికుడిగా గాంధీనగర్ అభివృద్ధి కి, సమస్యలు పరిష్కారానికి అందుబాటులో ఉంటూ కృషి చేస్తానన్నారు.అమ్మవడి ఇచ్చినట్లు ఇచ్చి నాన్న కు మద్యం బుడ్డీ లు త్రాగించి డబ్బులు ప్రభుత్వం వెనక్కి లాక్కుంటుందన్నారు.టీడీపీ, జనసేన ప్రకటించిన ఉమ్మడి మ్యానిఫెస్టో లోని సూపర్ -6 పథకాలు తో పేద ప్రజల అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు.మంగళపూరి కృష్ణయ్య, చిన పెంచలయ్య, దండు నరసింహ,రాజశేఖర్, కరుణాకర్,వినయ్,శ్రీను,రొక్కరొక్కల నాగరాజు, మనోజ్,లక్ష్మీ,జ్యోతి,శ్రీదేవి తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,సుబ్రహ్మణ్యం రాజు, మండల కమిటీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర రాజు, శ్రీనివాసులు రెడ్డి,స్థానిక నాయకులు ఏసుపాక పెంచలయ్య,బట్టేపాటి కృష్ణయ్య, రమేష్ రెడ్డి, రావూరు సురేంద్ర,చింతగుంట కృష్ణయ్య, శ్రీపాదం ఉదయ్, కేవీ నాయుడు, రత్నం యాదవ్, శ్రీవర్ధన్ రెడ్డి,ఆచారి,శ్యామ్, పట్టణ నాయకులు ముమ్మడి వెంకటేశ్వరరావు,నాలి మధు యాదవ్, జహంగీర్,శివకుమార్,బతిన ప్రణీత్ యాదవ్,పల్లి కోటేశ్వరరావు, వేల్పుల రమేష్,యదనపర్తి మధురెడ్డి, గూడూరు శివ, జనసేన నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

- గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్



**గూడూరు, మార్చి 5 (శ్రీచక్ర) :**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు అని గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం గూడూరు రూరల్ పరిధిలోని హైవేలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించడం వల్ల వాహనాలను అతివేగంగా నడుపుతారని దీంతో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నామని కేసులు పెట్టి జైలుకు కూడా పంపుతున్నామని చెప్పారు.

## సూళ్లూరుపేట ఏపీఎస్ఆర్టీసీలో ఘనంగా రామ్మోహన్ రావ్ వర్ధంతి వేడుకలు



**సూళ్లూరుపేట ప్రతినిధి, మార్చి 5 (శ్రీచక్ర) :**

ఏపీఎస్ఆర్టీసీ సూళ్లూరుపేట డిపో నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకుడు. ఎస్బిటి, ఎస్ఆర్బిఎస్,సృష్టికర్త ,రాజీవ్ రత్న అవార్డు గ్రహీత దివంగత పి.రామ్మోహన్ రావు 19వ వర్ధంతి సంధర్భంగా సూళ్లూరుపేట డిపో నందు డి పోలయ్య అద్యక్షులు ఆధ్వర్యంలోకార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్యా, మరియు తిరుపతి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. ఏమో. శేఖర్ పాల్గొని రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆర్టీసీ కార్మికులకు ఆయనచేసిన సేవలను కొనియాడినారు. అనంతరం ఆయన ఆత్మ కి శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మోనం పాటించి నివాళులు అర్పించినారు. సూళ్లూరుపేట డిపో ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమం నందు డిపో సెక్రటరీ ఏఎస్ .మన్యం చైర్మన్ భాస్కర్ జాయింట్ సెక్రటరీ షాజహాన్ మరియు గ్యారేజ్ సెక్రటరీ శశి గ్యారేజ్ నాయకుడు సునీల్ కుమార్ సీనియర్ నాయకుడు మూర్తి మరియు యువ నాయకుడు అసిస్టెంట్ మెకానిక్ మూర్తి ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేద్దాం ఇందిరమ్మ రాజ్యాన్ని సాధిద్దాం

- చిన్నిరాజ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి (ఆశావహులు) ఎంటెక్ బాబు.మైనారిటీ నాయకులు గౌస్ మొహిద్దీన్



**వరదయ్యపాలెం, మార్చి 5 (శ్రీచక్ర) :**

వరదయ్య పాలెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశావహులు ఉదయం పది గంటలకు సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్ని రాజ్ ని మర్యాదపూర్వక కలిసారు. ఇండియా కూటమిలో మనమందరం కలిసి పనిచేసి షర్మిల ని ముఖ్యమంత్రి గా రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ షర్మిళా రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని ఆ దిశగా మనందరం ముందుకు అడుగులు వేయాలని ఎంటెక్ బాబు కోరారు. అందులో భాగంగా నియోజకవర్గ సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నిరాజ్ గా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ విడుదల చేసిన వంటి మేనిఫెస్టో ప్రతి పేద కుటుంబానికి 5000 రూపాయలు ప్రతినెల ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఎంటెక్ బాబు తెలిపారు.కాబట్టి సిపిఐ ఆమ్ ఆద్మీ పార్టీ అన్ని పార్టీలు కలిసి కాంగ్రెస్ పార్టీతో పనిచేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేద్దాం ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ తీసుకొద్దాం అని ఎంటెక్ బాబు తెలిపారు.

## ఇన్నర్ వీల్ ఆధ్వర్యంలో వికలాంగులకు నిత్యవసర వస్తువుల పంపిణీ



**గూడూరు రూరల్, మార్చి 5 (శ్రీచక్ర) :**

స్థానిక త్యాగరాజావీది లోని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానములో (రెడ్ సంస్థ) ఆద్వర్యంలో ఇన్నర్ వీల్ %ు% ఆంద్రమహిళా మండలిలివారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా ఆంధ్ర మహిళ మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహినమ్మ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి దాత గా రేణుక గారు మరియు మల్లిక 5000 మరియు అందజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు విష్ణు వందన క్లబ్ సెక్రటరీ శశి రేఖ మహిళా మండలి అధ్యక్షురాలు జమున స్నేహలత లక్ష్మి ఇంకా రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, మెదురు శ్రీనివాసఆచారి,పల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## షర్మిల కాంగ్రెస్ భారీ బహిరంగ సభ విజయవంతం

- సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశావహులు
- ఎంటెక్ బాబు షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం
- మైనారిటీ అధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్





**సత్యవేడు, మార్చి 5 (శ్రీచక్ర) :**

సత్యవేడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయడానికి ఎమ్మెల్యే అభ్యర్థి ఆశావహులు ఎంటెక్ బాబు అహర్నిశలు కష్టపడుతూ పార్టీ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.ఇటీవలే కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భారీ బహిరంగ సభకు 15 వాహనాల్లో అభిమానులను,కార్యకర్తలు ను తరలించి పార్టీ కేడర్ లో తనదైన ముద్ర వేసుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్ తో కలిసి చురుగ్గా పాల్గొంటూ ప్రజల్లోకి పార్టీ గుర్తును,పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ని ముఖ్యమంత్రి చెయ్యాలని గట్టిగా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ కి దోహధపడ్డారు.ఇవన్నీ పార్టీ దృష్టిలో పెట్టుకుని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా పార్టీ కోసం కష్టపడి, స్థానిక నాయక్వత్వానికి కేటాయించాలని,ఈ విషయం లో ఎంటెక్ బాబు కు టికెట్ ఇస్తే కాంగ్రెస్ పార్టీ మరో ముందడుగు వేస్తుందని నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు కోరుకుంటున్నారు.

## బి యన్ కండ్రిగ హైస్కూల్‌లో ఘనంగా సరస్వతీ పూజ



**బియన్ కండ్రిగ, మార్చి 5 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా బి యన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మంగళవారం ఉదయం ప్రధానోపాధ్యాయులు కే రమణయ్య ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సరస్వతి పూజ నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయుల రమణయ్య మాట్లాడుతూ రేపు జరగబోవు 10వ తరగతి పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు సరస్వతీ పూజ నిర్వహించి సరస్వతీ దేవికి ఘనంగా నమస్కారాలతో పూజ నిర్వహించారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు జరిపారు.ఈ సాంస్కృతి కార్యక్రమాల్లో ఒక్కో విద్యార్థిని విద్యార్థి వారి వారి ప్రతిభను కనపరిచినారు. గతంలో అనగా మూడు సంవత్సరములకు ముందు ఇదేవిధంగా సరస్వతి పూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సాంస్కృతి కార్యక్రమంలో దేశభక్తి గీతాలు ప్రస్తుతం జరుగుతున్నటువంటి వాతావరణ కాలుష్యాన్ని గురించి, బాల్యవివాహాలను గురించి,విద్యార్థినీ విద్యార్థులు వాళ్ళ ప్రతిభను ఘనపరిచి ఉపాధ్యాయులను అటు తల్లిదండ్రులను ముగ్ధలు చేశారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు రమణయ్య ను ఘనంగా శాలువాతో సత్కరించారు. తదుపరి ప్రధానోపాధ్యాయుల రమణయ్య ను తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసులను పూర్వ విద్యార్థులు బుద్ధుని విగ్రహంతో సన్మానించడం జరిగినది. ఈరోజు ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించి బుచ్చినాయుడు కండ్రిగ మండల ప్రజలను విద్యార్థిని విద్యార్థులు ఆనందంపజేశారు. చిట్టచివరిగా

## ఆటో డ్రైవర్లు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు మనుబోలు ఎస్సై అజయ్ కుమార్



**గూడూరు రూరల్, మార్చి 5 (శ్రీచక్ర) :**

ఆటో డ్రైవర్లు నిబంధన అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని మనుబోలు ఎస్సై అజయ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.మద్యం తాగి వాహనం నడపడం, సరైన పత్రాలు లేకుండా వుండడం, టౌన్ పరిధిలో ఎక్కడపడితే అక్కడ ఆటోలను పార్కింగ్ చేయడం, అతివేగం, అధిక లోడ్ ప్యాసెంజర్లను ఎక్కించుకోవడం లాంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రతి ఆటోలో యజమాని వివరాలు తెలిపే క్యూఆర్ కోడ్ స్కానర్ తప్పనిసరిగా వుండాలన్నారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు ప్రయాణించినప్పుడు వారి సమాచారం ఇవ్వాలన్నారు. ఆటోలను నిర్ణీత ప్రదేశంలోనే ఆపాలన్నారు. అడ్డదిడ్డంగా ఆపితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు అల్లూరు రమేష్ తదితరులు ఉన్నారు.

బుధవారం । మార్చి । 06 । 2024
Wednesday । 06 । March । 2024
email: sreechakratelugu@gmail.com

శ్రీచక్ర

తిరుపతి

# ప్రభాస్‌తో మళ్లీ సినిమా చేయాలని ఉంది

### భీమా చిత్ర విశేషాలను పంచుకున్న గోపీచంద్

విజయం కోసం పరితపిస్తున్న నటుల్లో గోపీచంద్ ఇప్పుడు 'భీమా' అనే సినిమాతో మార్చి 8న ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఈ సినిమా విడుదలవుతోంది, ఈ సినిమా నేపథ్యం పరశురామ క్షేత్రం అని చెప్పారు. డిసెంబర్‌లో విడుదల చెయ్యాలని అనుకున్నా..అప్పట్లో 'సలార్' లాంటి పెద్ద సినిమా రావటం వల్ల వాయిదా వేసుకున్నారు. జనవరిలో కూడా పండగ సినిమాలు చాలా వున్నాయి, ఇక ఆలా వాయిదా పడుతూ ఇప్పుడు మార్చి 8, మహా శివరాత్రికి విడుదల కానుంది. 'భీమా' సినిమా గురించి గోపీచంద్ మాట్లాడుతూ 'ఈ సినిమా అన్ని భావోద్వేగాలు కలగలిపిన ఒక వాణిజ్యపరమైన సినిమా. తప్పకుండా ఆడుతుంది అనే నమ్మకం మాత్రం వుందని చెప్పారు. దర్శకుడు హర్ష ఈ కథ నాకు చెప్పేటప్పుడు, భీమా పాత్రకి నేను బాగా కనెక్ట్ అయ్యాను. ఇంతకు ముందు పోలీసాఫీసర్ పాత్రలు చేసినా అందులో కథ అంతా ఆ పోలీసు పాత్ర చుట్టూ తిరుగుతాయి, కానీ ఇందులో అలా కాదు, వేరేలా ఉంటుంది, ఒక చిన్న సెమి ఫాంటసీ కూడా ఉంటుంది, ఆ పాయింట్ కొత్తగా ఉండటమే కాకుండా నాకు బాగా నచ్చి ఈ సినిమా చేసాను అని గోపీచంద్ చెప్పారు.'భీమా'లో కూడా రెండు పాత్రలు ఒకటి పోలీసాఫిసర్, రెండోది ఒక శక్తివంతమైన పాత్ర వున్నాయి. 'అఖండ' సినిమాతో ఈ 'భీమా' పోల్చడం నాకైతే మంచిదే అనిపిస్తుంది. ఈ సినిమాలో పోరాట సన్నివేశాలు వున్నాయి, అలాగే వినోదాత్మక సన్నివేశాలు కూడా చాలా వున్నాయి. దీనికితోడు మంచి భావోద్వేగాలు వున్నాయి. పోరాట సన్నివేశాలలో హీరో వెళ్లి పది ఇరవై మందిని కొడితే ప్రేక్షకుడు చాలా బోర్ ఫీల్ అవుతాడు, ఒక సెన్స్ లేకుండా పోతుంది, అదే అందులో ఒక భావోద్వేగం వుండి, ఆ పోరాట సన్నివేశం చేస్తే, చేసేవాళ్ళకి, చూసే వాళ్ళకి కూడా హత్తుకుంటుంది. ఈ సినిమాలో అన్ని అలా కుదిరాయని చెప్పారు. 'లౌక్యం' లాంటి సినిమాలు' అని చెప్పారు. 'లౌక్యం' విజయం సాధించింది. 'భీమా'లో అన్ని ఎలెమెంట్స్ వున్న సినిమా, బాగుంటుంది అనే అనుకుంటున్నా. ప్రతి సినిమా విజయం సాధించాలని ప్రతి నటుడు కష్టపడి చేస్తారు. 'భీమా' సినిమా దర్శకుడు హర్ష ఈ సినిమా లో కథనం, ట్విస్ట్ లు అన్నీ బాగా చూపించగలిగాడు. పాన్ ఇండియా సినిమా కోసం కథ రాసుకుంటే నడవదు, ఎందుకంటే హిందీ ప్రేక్షకులకి, మన ప్రేక్షకులకి చాలా విషయాల్లో వ్యత్యాసం వుంది. ఇప్పుడు ఒక్క ప్రభాస్ కి తప్పితే ఏ నటుడూ కూడా పాన్ ఇండియా సినిమాలు చెయ్యడం లేదు, ఆ నటులకి కథలు రాయటం లేదు. ఎప్పటికైనా ప్రభాస్ తో మళ్ళీ కలిసి సినిమా చెయ్యాలని వుంది అని చెప్పారు గోపీచంద్. అతనొక్కడితోటే కాదు, మిగతా నటులతో కూడా కథ నచ్చితే సినిమా చేస్తాను అని చెప్పారు. తన రాబోయే సినిమాల గురించి మాట్లాడుతూ దర్శకుడు శ్రీను వైట్ల తో సినిమా 30 శాతం పూర్తయిందని, నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ తో ఒక సినిమా ఉందని, అలాగే దర్శకుడు రాధాకృష్ణతో కూడా కథా చర్చలు



# అందాల ఆరబోతలో పోటీపడుతున్న రాశీఖన్నా









టాలీవుడ్ సుందరి రాశీ ఖన్నా అందాల ప్రదర్శనలో ఏమాత్రం తగ్గడం లేదు. రోజురోజు అంతకుమించి అనేలా దూసుకెళుతుందే తప్పితే ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ప్రస్తుతం టాలీవుడ్‌ను సైడ్‌కు పెట్టి పూర్తిగా బాలీవుడ్ పైనే దృష్టి పెట్టిన ఈ ముద్దుగుమ్మ అక్కడ పోటీలో నిలబడేందుకు, అవకాశాలు పట్టేయడానికి గ్లామర్ డోస్ పెంచుతూ పోతూ ఇక్కడ కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెడుతోంది.వారం రోజుల క్రితం అసలు బట్టలు ఉన్నాయా లేవా అనే విధంగా బట్టలు వేసుకుని ఫొటోషూట్లు చేసిన ఈ చిన్నది.. మళ్లీ ఇప్పుడు అదే స్థాయిలో అందాల ప్రదర్శన చేసి అభిమానులకు కనులవిందు చేసింది.తాజాగా రెడ్ అవుట్ ఫిట్‌లో డ్రెస్‌ను జార విడిచి మరి అందాలను చూపిస్తూ మెస్మరైజ్ చేసింది. దీంతో అభిమానులు సినిమాలు లేకున్నా ఫర్లేదు మూడు రోజులకోసారి ఈ మాత్రం దర్శనం ఇస్తే చాలు అనేంత వరకు ఫ్యాన్స్ వెళ్లి పోయారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో సిద్దార్థ్ మల్హోత్రా తో కలిసి యోధ అనే వార్ ఓరియంటెడ్ సినిమాలో నటించగా అది త్వరలో విడుదలకు రెడీ అయింది. ఇక తెలుగులో డీజే టిల్లు స్టార్ జోన్నలగడ్డ సిద్దుతో కలిసి చేస్తున్న తెలుసుకదా అనే చిత్రం తప్పితే మరో చిత్రానికి సంతకం చేయలేదు.ఇక హిందీలో ఫర్జీ అనే వెబ్ సిరీస్ పార్ట్2 లో నటించనుంది.

# అల్లు అర్జున్ నటనంటే ఎంతో ఇష్టం



### నటి సమంత హాట్ కామెంట్స్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై ప్రశంసల వర్షం కురిపించింది అగ్ర కథానాయిక సమంత. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ వీడియోలు వైరల్‌గా మారాయి. ఇటీవల ఓ కాలేజీ ఫెస్ట్‌లో పాల్గొన్న సమంతను కొందరు స్టూడెంట్స్ 'నటనలో మీకు స్ఫూర్తి ఎవరు?' అని అడిగారు. 'యాక్టింగ్‌లో నాకు అల్లు అర్జున్ స్ఫూర్తి అని సమాధానమిచ్చింది. తనతో కలిసి మరోసారి సినిమా చేయాలనుకుంటున్నా. ఎందుకంటే యాక్టింగ్ బీస్ట్‌గా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు బన్నీ' అని ఆమె అన్నారు. ప్రస్తుతం ఈ వీడియోలను బన్నీ ఫాన్స్ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. గతంలోనూ ఓ సందర్భంలో సమంత ఇదే విషయాన్ని చెప్పింది. అల్లు అర్జున్ తన సూపర్ హీరో అని చెప్పింది. వీళ్లిద్దరూ కలిసి 'సన్ ఆఫ్ సత్యమూర్తి'లో నటించారు. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా చక్కని విజయాన్ని అందుకొంది. అలాగే సుకుమార్ డైరెక్షన్‌లో వచ్చిన 'పుష్ప'లో అల్లు అర్జున్, సమంత 'ఊ అంటావా..' పాటకు స్టెప్పులేశారు. ఈ పాట పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని ఓ ఊపు ఊపింది. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'పుష్ప: ది రూల్' రూపొందుతోంది. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ సినిమా ఆగస్టు 15న విడుదల కానుంది. ఇందులోనూ ఓ ఐటెమ్ సాంగ్ ఉందని టాక్. అయితే ఇందులో ఆ పాటలో సమంత కనిపిస్తారా లేక వేరే హీరోయిన్ ఎవరైన కనిపిస్తార అన్నది తెలియాల్సి ఉంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**